# ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భారతదేశం యొక్క పొరుగు దేశాలు మరియు హిందూ మహాసముద్ర ప్రాంత దేశ నాయకులు పాల్గొన్నారు

జూన్ 09, 2024

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు మంత్రి మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం 09 జూన్ 2024న రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. భారతదేశం యొక్క పొరుగు దేశాలు మరియు హిందూ మహాసముద్ర ప్రాంత దేశ నాయకులు గౌరవ అతిథులుగా ఈ వేడుకలో పాల్గొన్నారు.

2. వేడుకకు హాజరైన నాయకులలో శ్రీలంక అధ్యక్షుడు హిస్ ఎక్సలెన్సీ శ్రీ. రణిల్ విక్రమసింఘే; మాల్దీవుల అధ్యక్షుడు, హిస్ ఎక్సలెన్సీ డాక్టర్. మొహమ్మద్ ముయిజ్జు; సీషెల్స్ ఉపాధ్యక్షుడు, హిస్ ఎక్సలెన్సీ శ్రీ. అహ్మద్ అఫీఫ్; బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి, హిస్ ఎక్సలెన్సీ షేక్ హసీనా; మారిషస్ ప్రధాన మంత్రి, తన జీవిత భాగస్వామితో కలిసి హిస్ ఎక్సలెన్సీ శ్రీ. ప్రవింద్ కుమార్ జుగ్నాథ్; నేపాల్ ప్రధాన మంత్రి, హిస్ ఎక్సలెన్సీ శ్రీ. పుష్ప కమల్ దహల్ 'ప్రచండ'; మరియు భూటాన్ ప్రధాన మంత్రి, హిస్ ఎక్సలెన్సీ శ్రీ షెరింగ్ టోబ్గే ఉన్నారు. మాల్దీవులు, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ దేశాల నేతలు మంత్రులతో కలిసి హాజరయ్యారు.

3. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతలతో రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు. చారిత్రాత్మకంగా మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు ఆయనకు నేతలు అభినందనలు తెలిపారు. ఈ వేడుకకి హాజరయినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, 'పొరుగుదేశానికి మొదటి ప్రాధాన్యత' విధానం మరియు 'SAGAR విజన్' పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. 2047 నాటికి తన లక్ష్యమైన వికసిత్ భారత్ కోసం కృషి చేస్తున్నప్పటికీ, తన మూడవ పదవీ కాలంలో, భారతదేశం సదరు దేశాల యొక్క సన్నిహిత భాగస్వామ్యంతో ఈ ప్రాంతం యొక్క శాంతి, పురోగతి మరియు శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తుందని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. ఈ సందర్భంలో, ఈ ప్రాంతంలో ప్రజల బలమైన సంబంధాలు, అనుసంధానత కోసం ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ సౌత్ వాయిస్‌ను భారత్ మరింతగా విస్తరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

4. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన విందులో కూడా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రపతి వారికి స్వాగతం పలకడంతో పాటు, దేశ సేవలో ప్రధాని మోదీకి తన శుభాకాంక్షలు

తెలియజేస్తూ, భారతదేశ ప్రజాస్వామ్య సాధన తన మాత్రమే ప్రజలకు గర్వకారణం కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

5. ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా భారతదేశం యొక్క పొరుగు దేశాలు మరియు హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల నుండి నాయకులు పాల్గొనడం, ఈ ప్రాంతంతో భారతదేశం యొక్క బలమైన స్నేహం మరియు సహకారాన్ని ప్రముఖంగా పేర్కొంది.

**న్యూఢిల్లీ**
**జూన్ 09, 2024**